

# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A++' Grade
ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్ : 0891-2844000

MAY 19 - 25, 2024

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor & Publisher : Prof. M. James Stephen

సంపుటి : 3 | సంచిక : 119 | పేజీలు : 4


## జీవవైవిధ్యం, పర్యావరణం..

# సమతుల్యత అందరి బాధ్యత

**ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి**

**వర్సిటీ బోటని విభాగంలో ఘనంగా అంతర్జాతీయ జీవ వైవిధ్య సదస్సు**



**ఏయూ న్యూస్, మే :** జీవ వైవిధ్యం, పర్యావరణ సమతుల్యత అందరి బాధ్యతని ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అన్నారు. ఏయూ వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏయూ కెమిస్ట్రి విభాగ సెమినార్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ సంపద తగ్గిపోవడం, గ్రీన్ హౌస్ గ్యాస్ ఉద్గారాలు పెరిగిపోవడం పర్యావరణ ముప్పుకు కారణంగా అవుతున్నాయన్నారు. **తరువాయి 2 లో**

## ఏపీ సెట్ ఫలితాలు విడుదల



**ఏయూ న్యూస్, మే :** రాష్ట్ర స్థాయి అర్హత పరీక్ష ఏపి సెట్ 2024 ఫలితాలను ఇటీవల విడుదల చేశారు. ఈ మేరకు ఏపిసెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య జి.ఎం.జె.రాజు ఇటీవల ప్రకటన విడుదల చేశారు. ఏపిసెట్ వెబ్‌సైట్‌లో ఫలితాలను పొందుపరిచినట్లు వెల్లడించారు. ఈ పరీక్షకు మొత్తం 30,448 మంది ఈ పరీక్షకు హాజరుకాగా 2,444 మంది అర్హత సాధించినట్లు వెల్లడించారు. అర్హత సాధించిన విద్యార్థులు, స్కోర్ కార్డ్ తదితర వివరాలను ఏపి సెట్ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చునన్నారు. ఏయూ ఆచార్యుడు జి.ఎం.జె.రాజు ఈ ఏడాది ఏపిసెట్ మెంబర్ సెక్రటరీగా వ్యవహారిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సెట్ పరీక్ష నిర్వహణ, ఫలితాల విషయంలో పగడ్బంగా ఏర్పాటు చేశారు. దరఖాస్తులో అభ్యర్థులు అందించిన వివరాలు ఆధారంగా సర్టిఫికేట్ల పరిశీలన పూర్తిచేసి అర్హత సాధించిన విద్యార్థులు జాబితాను సైతం ప్రకటించారు. ఆయా అభ్యర్థులకు అర్హత పత్రాలను సైతం పంపించారు. ఈ నేపథ్యంలో పరీక్ష నిర్వహణ, ఫలితాల వెల్లడిపై షెడ్యూల్‌కు అనుగుణంగా అందించిన సేవలకు గాను ఆచార్య జీఎంజె రాజుకు ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు. పలు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు నోటిఫికేషన్లకు ఈ సెట్ అర్హత అభ్యర్థులకు కలిసిరానుంది.

## ఏపీ ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్..వీసీతో భేటీ



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చిరంజీవి చౌదరి ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. విశాఖలో జరుగుతున్న ఓ సదస్సులో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించి వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డితో ఆయని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు వీసీ ఏయూ చారిత్రక నేపథ్యం, ప్రత్యేకతలను వివరించారు. ఏయూలో జరిగిన అభివృద్ధి, వర్సిటీ నలుమూలలా స్థాపించిన టెక్, ఫార్మా, ఫుడ్, మెరైన్ ఇంక్యుబేషన్ సెంటర్ల పనితీరు, విద్యార్థులకు లభిస్తున్న ఉద్యోగ అవకాశాలు, అకడమిక్ ప్రగతిని తెలియజేశారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇటీవల దేశంలో అత్యుత్తమ నాక్ ర్యాంకింగ్ సొంతం చేసుకుందన్నారు. 3.74 సీజీపీఏతో ఏప్లస్‌ప్లస్ గ్రేడ్ సాధించినట్లు తెలిపారు. సందర్భంగా వర్సిటీ తరపున చిరంజీవి చౌదరి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ హార్టీకల్చరల్ యూనివర్సిటీ వీసీ ఆచార్య టి.జానకీరామ్, ఏపీ బయోడైవర్సిటీ బోర్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత కళాత్మక ప్రోత్సాహానికి

# స్టార్ ఆఫ్ ఇండియా టాలెంట్ షో

**జూన్ 15 నుంచి దరఖాస్తుల ఆహ్వానం**

**ఏయూ వేదికగా జరగనున్న ఫైనల్స్**

**వివరాలు వెల్లడించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి**




వివరాలు 4లో

## డాక్టర్ ప్రకాశరావుకు

# బయోడైవర్సిటీ కన్జర్వర్ అవార్డ్



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం బోటనీ విభాగ అధ్యాపకుడు డాక్టర్ జె.ప్రకాశరావుకు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు లభించింది. నేషనల్ బయోడైవర్సిటీ బోర్డ్ ఆయన్ని 'బయోడైవర్సిటీ కన్జర్వర్ అవార్డు'తో సత్కరించింది. ఈ నెల 22వ తేదీన ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగిన అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని వేడుకలను పురస్కరించుకొని ఆయనికి ఈ అవార్డును అందజేసింది. ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు ఈ వేడుకల్లో పాల్గొన్న ఇతర అతిథుల చేతుల మీదగా డాక్టర్ ప్రకాశరావు ఈ అవార్డును అందుకున్నారు. మొక్కల పరిరక్షణకు, జీవవైద్య సమతుల్యతకు ఆయన చేస్తున్న కృషిని ఈ సందర్భంగా బోర్డు కొనియాడింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాశరావుకు పలువురు వర్సిటీ, బోటని విభాగ ఆచార్యులు అభినందనలు తెలియజేశారు.

## జీవవైవిధ్యం, పర్యావరణ

# సమతుల్యత అందరి బాధ్యత

▶▶ మొదటి పేజీ తరువాయి

ఈ నేపధ్యంలో భవిష్యత్‌లో ఇది వాతావరణంపైనా, మానవ జీవనంపైనా తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఇందు కోసం పర్యావరణ పరిరక్షణకు సంఘటితంగా, ప్రణాళికాబద్ధంగా పనిచేయాల్సిన అవశ్యకత అందరిపైనా ఉందన్నారు. పర్యావరణం, జీవ వైవిధ్యంలో సమతుల్యత కాపాడటమే ప్రతిఒక్కరి లక్ష్యం కావాలన్నారు. ప్రకృతి ప్రేమికులుగా ప్రతీ వ్యక్తి మారాల్సిన అవసరం ఉందన్నారు. సర్వప్రాణి సేవ భగవంతుని సేవగా నిలుస్తుందన్నారు. కర్బన ఉద్గారాలు పెరిగిపోవడం సముద్ర ప్రాణులపైనా తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. డాక్టర్ వై.ఎస్.ఆర్.హార్టికల్చరల్ యూనివర్సిటీ వీసీ ఆచార్య టి.జానకీరామ్ మాట్లాడుతూ జీవ వైవిధ్య పరిరక్షణతో ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రత సాధ్యమవుతుందన్నారు. ప్రతికృతిలో ప్రతి జీవి తన బాధ్యతను క్రమపద్ధతిలో నిర్వర్తించినప్పుడే భవితరాలకు ఈ సుందర ప్రకృతి, కాలుష్య రహిత వాతావరణం అందించగలమన్నారు. ఈ దిశగా మనిషి ప్రత్యేక కృషి చేయాలన్నారు. నేషనల్ బయోడైవర్సిటీ బోర్డ్ సభ్యుడు ఆచార్య హంచిలాల్ మాట్లాడుతూ ఉష్ణోగ్రతల్లో ఒక్క డిగ్రీ మార్పు పెరుగుదల జరిగినా అది వ్యవసాయ రంగాన్ని ఎంతో ప్రభావితం చేస్తుందన్నారు. ఆర్కిటిక్, అంటార్కిట్ ప్రాంతాలపై ఉష్ణోగ్రతల ప్రభావం, పర్యవసానాలను ఆయన వివరించారు. ఏపీ



బయో డైవర్సిటీ బోర్డ్ మెంబర్ సెక్రటరీ బీవీఏ కృష్ణమూర్తి మాట్లాడుతూ క్లైమేట్ ఛేంజ్ ప్రభావంతో ప్రపంచ జీడీపీ సైతం దెబ్బతింటుందన్నారు. పర్యాటకం పేరుతో జీవ వైవిధ్యం దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు. జీవ వైవిధ్యం దెబ్బతింటే దాని ప్రభావం ప్రతీ వ్యక్తి జీవితంపైనా ఉంటుందన్నారు. అనంతరం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, విభాగాధిపతి ఆచార్య కె.సంధ్య దీపిక తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, ఏపి బయోడైవర్సిటీ బోర్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. సదస్సులో విభిన్న ప్రాంతాలకు చెందిన ప్రతినిధులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అతిథులను ఈ సందర్భంగా సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, బోటని విభాగాధిపతి ఆచార్య సంధ్యదీపిక తదితరులు సత్కరించారు.

# మిల్లెట్స్ బుద్ధ.. చిత్రపటం అందజేత

**ఏయూ న్యూస్, మే :** బుద్ధ పూర్ణమిని పురస్కరించుకుని నగరానికి చెందిన చిత్రకారుడు మోకా విజయ్ కుమార్ ప్రత్యేకంగా మిల్లెట్స్ ను ఉపయోగించి బుద్ధుని చిత్రపటాన్ని తీర్చిదిద్దారు. నాలుగు అడుగులు ఎత్తు, మూడు అడుగుల వెడల్పు కడిగిన ఈ చిత్రపటాన్ని కేవలం మిల్లెట్స్ ఉపయోగించి 20 రోజులు శ్రమించి తయారు చేశారు. ఇటీవల ఎంవిపి కాలనీలోని ఏయు అంతర్జాతీయ విద్యార్థినుల వసతి గృహంలో బౌద్ధ భిక్షువులకు ఈ చిత్రాన్ని అందజేశారు. అనంతరం బౌద్ధ భిక్షువులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. మిల్లెట్స్ ఉపయోగించి ఎంతో కళాత్మకంగా సహజత్వంతో తొనికిసలాడే విధంగా చిత్రపటాన్ని తీర్చిదిద్దిన చిత్రకారుడు విజయ్ కుమార్‌కు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ విద్యార్థుల హాస్టల్స్ చీఫ్ వార్డెన్ ఆచార్య ఈశ్వర్ కుమార్, మహిళా హాస్టల్ వార్డెన్ డాక్టర్ కె. రాజమాణిక్యం తదితరులు పాల్గొన్నారు. గౌతమ బుద్ధుని ప్రత్యేకమైన చిత్రపటాన్ని తమతో ఆవిష్కరింప చేయడం పట్ల బౌద్ధ బిక్షువులు ఆనందం వ్యక్తం చేశారు. బుద్ధుని ఆశీస్సులు ఈ రూపంలో తమకు లభించాయని వారు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



# వెహికల్ ఇన్‌స్పెక్టర్‌కు వీసీ అభినందన

**ఏయూ న్యూస్, మే :** విశాఖ నగర వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఐ.మాధవీకి ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అభినందనలు తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ద్వారా మాధవి చేసిన పరిశోధనలకు గాను ఇటీవల ఆమెకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. ఈ నేపథ్యంలో ఆమె వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి చేతుల మీదగా ఇటీవల ఆయని కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. విభాగ ఆచార్య ఎల్.ఎస్.వి.ప్రసాద్ పర్యవేక్షణలో డీజిల్ ఇంజన్లలో ఉద్గారాలను తగ్గిస్తూ, సామర్థ్యాన్ని పెంచే దిశగా జరిపిన పరిశోధనకు ఆమె డాక్టరేట్ సాధించారు. బయో డీజిల్ బైబానియం నానో పార్టికల్ని జోడించి ఇంధనంగా ఈ పరిశోదనలో ఉపయోగించారు. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి నుంచి ఆమె డాక్టరేట్ ఉత్త ర్వులను గురువారం స్వీకరించారు. ఈ సందర్భం గా డీటీసీ డాక్టర్ జి.సి.రాజారత్నం, ఏవో ఐ.రఘు విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు ఎందీఐ మాదవిని అభినందించారు.



# ఈ వారం డాక్టరేట్లు

## సౌజన్యకి డాక్టరేట్




**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని గురుగుబిల్లి సౌజన్యకి డాక్టరేట్ లభించింది. ఏయూ ఫార్మాసూటికల్ సైన్స్ కళాశాలలో 'ఎక్స్ట్రాసెల్యూలార్ టైరోసినేజస్ ఫ్రామ్‌నోవెల్ ఆక్టినో బాక్టీరియా ఫెర్మన్‌టెటివ్ ప్రోడక్షన్, ఆప్టిమైజేషన్ అండ్ కెమికల్ అండ్ స్ట్రక్చరల్ క్యారెక్టరైజేషన్' అనే అంశంపై చేసిన పరిశోధనలకుగాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో సౌజన్యకి ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. పార్మశీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.గిరిజాశంకర్ పర్యవేక్షణలో సౌజన్య పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు సౌజన్యకు అభినందనలు తెలియజేశారు.

## సునీల్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి సునీల్ నందిపాటికి డాక్టరేట్ లభించింది. ఏయూ సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో 'లైఫ్ సైకెల్ యస్‌స్మెంట్ అండ్ ఎనర్జీ ఎఫిషయన్సీ స్టడీస్ ఆన్ సస్టయినబల్ హైల్కలి ఎక్టివిటెడ్ సిరామిక్ టైల్స్ డస్ట మెసోనరీ బ్లాక్స్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో సునీల్ ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య జి.వి.ఆర్.శ్రీనివాసరావు పర్యవేక్షణలో సునీల్ పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు సునీల్‌కు అభినందనలు తెలియజేశారు.

## సుధీర్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి ఎం.సుధీర్‌కు డాక్టరేట్ లభించింది. ఏయూ కెమిస్ట్రీ విభాగంలో 'రిజియో సెలెక్టివ్ సింథసిస్ ఆఫ్ 1 – అరైల్‌నాప్థలీన్స్, కాంజుగేటెడ్ ఈ నోన్స్ అండ్ లిగ్నన్ లాక్టోన్స్ బై టెరిఫ్లిక్ యాసిడ్ కెటాలిసిస్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో సుధీర్ ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య బి.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో సుధీర్ పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు సుధీర్‌కు అభినందనలు తెలియజేశారు.

## మమతకి డాక్టరేట్




**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని మట్ట మమత డాక్టరేట్ లభించింది. ఏయూ ఇంగ్లీషు విభాగంలో 'ఫెమినిజమ్ ఇన్ ద సెలెక్ట్ నోవల్స్ ఆఫ్ సుధ మూర్తి ఏ స్టడీ' అనే అంశంపై చేసిన పరిశోధనలకుగాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో మమత ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.ప్రసన్నాశ్రీ పర్యవేక్షణలో మమత పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు మమతకు అభినందనలు తెలియజేశారు.

## వేణుగోపాల్‌కు డాక్టరేట్




**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి కె.వేణుగోపాల్‌కు డాక్టరేట్ లభించింది. ఏయూ ఇనుస్టుమెంట్ టెక్నాలజి విభాగంలో 'డిజైన్ అండ్ ఎనాలిసిన్ ఆఫ్ మ్యూటువల్ కపిలింగ్ రిడక్షన్ ఇన్ మైమో ఎంటినాస్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో వేణుగోపాల్ ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య వై.శ్రీనివాసరావు పర్యవేక్షణలో వేణుగోపాల్ పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు వేణుగోపాల్‌కు అభినందనలు తెలియజేశారు.

## గ్లోరి విక్టోరియాకి డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని పి.గ్లోరి విక్టోరియాకు డాక్టరేట్ లభించింది. ఏయూ విద్య విభాగంలో 'రోల్ ఆఫ్ సైన్స్ టీచర్స్ ఇన్ డెవలపింగ్ సైంటిఫిక్ అటిట్యూడ్స్ ఎమాంగ్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్ ఇన్ విశాఖపట్నం డిస్ట్రిక్ట్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో గ్లోరి విక్టోరియాకి ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య నిమ్మ వెంకటరావు , ఆచార్య టి.షారోన్‌రాజు పర్యవేక్షణలో గ్లోరి విక్టోరియా పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు గ్లోరి విక్టోరియాకు అభినందనలు తెలియజేశారు.

## యువత కళాత్మక ప్రోత్సాహానికి

# స్టార్ ఆఫ్ ఇండియా టాలెంట్ షో



**ఏయూ న్యూస్, మే :** యువతలో కళాత్మక విజ్ఞానాన్ని, ప్రతిభను ప్రోత్సహించేందుకు నక్షత్ర టాలెంట్ షో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి తెలిపారు. ఈ పోటీలలో ఎంటర్‌టైన్‌మెంట్ క్యూబ్ నెట్ వర్క్స్ సంస్థ నిర్వహిస్తుండగా ఆంధ్రవిశ్వవిద్యాలయం భాగస్వామి అవుతున్నట్లు వీసీ తెలిపారు. ఇటీవల ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కార్యక్రమం వివరాలతో కూడిన పోస్టర్‌ను వీసీ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మానవ సంబంధాలను బలోపేతం చేయడానికి కళలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ దిశగా ఆర్ట్స్, మ్యూజిక్, డాన్స్ అంశాల్లో యువతను ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. యువతలో చదువుతో పాటు వారిలో ఉన్న ఇతర ప్రతిభలను ప్రోత్సహించడమే ఈ పోటీల ముఖ్యఉద్దేశమన్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో మనిషి యాంత్రికంగా మారుతున్న ప్రస్తుత తరుణంలో యువతలో ఉన్న టాలెంట్‌ను తట్టిలేపి, వారిని ప్రోత్సహిస్త్రంచాల్సిన అవసరం ఏయూ వంటి విశ్వవిద్యాలయాలపై ఉందన్నారు. ఇందులో భాగంగానే ఈ పోటీలలో ఏయూ భాగస్వామిగా నిలుస్తుందన్నారు. ఈ పోటీల ఫైనల్ కార్యక్రమాన్ని ఏయూ వేదికగా నిర్వహించనున్నట్లు వీసీ తెలిపారు. ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు మాట్లాడుతూ ఎంటర్‌టైన్‌మెంట్ క్యూబ్ నెట్ వర్క్స్ సంస్థతో సంయుక్తంగా ఏయూ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జూనియర్, సీనియర్‌గా రెండు విభాగాలుగా, మూడు అంశాల్లో (మ్యూజిక్, డాన్స్, ఆర్ట్స్) ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా, అన్ని వయసుల యువత ఈ పోటీలలో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎన్.విజయ్‌మోహన్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో టాంలెంట్‌ను ప్రోత్సహించే విధంగా నక్షత్ర ద స్టార్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందన్నారు. కళలకు నిలయంగా నిలచే ఆంధ్రవిశ్వవిద్యాలయం ఈ కార్యక్రమంలో భాగస్వామిగా నిలవడం ఎందరికో మేలు చేస్తుందన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచే వారిని ఏయూ బ్రాండ్ అంబాసిడర్‌గా కూడా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఎలాంటి అర్హత లేదన్న ఆయన ప్రతిభకు కలిగిన ప్రతి యువకుడు ఉచితంగా ఈ పోటీల్లో పాల్గొవచ్చున్నారు.

## పోటీల నిర్వహణ ఇలా..



కార్యక్రమం నిర్వాహకులు, నటుడు షాహిద్ అబ్దుల్ మాట్లాడుతూ ఏపి, తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో నక్షత్ర ద స్టార్ ఆఫ్ ఇండియా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అడిషన్స్ ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో జరుగుతాయన్నారు. ఏపీలో జూన్ 15న ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ అనుమతిస్తామని, తెలంగాణలో జూన్ 17 నుంచి రిజిస్ట్రేషన్‌లు ఆన్‌లైన్‌లో జరుపుతామన్నారు. మూడు అంశాల్లో అడిషన్స్ ద్వారా దరఖాస్తు దారులు వారి టాలెంట్‌ను ప్రదర్శిస్తూ తొలుత వీడియోలు పంపించాల్సిన ఉంటుందన్నారు. అనంతరం సంస్థ నిర్ధేశించిన నిడివితో వీడియో చేసి పెట్టాలన్నారు. ఈ రెండు దశల్లో ఉత్తమ ప్రతిభ కనభరచిన వారికి ఫినాలే సెలక్షన్‌కు అనుమతించడం జరుగుతుందన్నారు. అనంతరం ఫైనల్ పోటీలు జరుగుతాయన్నారు. ఆయా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనభరచిన వారే ఫైనల్‌లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఫైనల్ పోటీల్లో విజేతలుగా నిలిస్తే వారిని నక్షత్ర ద స్టార్ ఆఫ్ ఏపీగా ప్రకటించడం జరుగుతుందన్నారు. అనంతరం వివిధ రాష్ట్రాల అభ్యర్థుల మధ్య పోటీ నిర్వహించి ద స్టార్ ఆఫ్ ఇండియాగా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఫైనల్ పోటీలకు న్యాయనిర్ణేతలుగా సంగీత దర్శకుడు రఘు కుంచె హాజరవుతారన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే అభ్యర్థులకు సంస్థ వెబ్‌సైట్ ద్వారా ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయడం జరుగుతుందన్నారు.

## పరీక్షల భవనంలో

# వసతుల మెరుగు

### టాయిలెట్స్ పూర్తిస్థాయి ఆధునికీకరణ

### రూ.5 లక్షలతో రెండు బ్లాకులు సిద్ధం



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరీక్షల భవనంలో వసతులు మెరుగుపరిచారు. టాయిలెట్స్ బ్లాక్‌ని పూర్తిగా ఆధుకినీకరించారు. ఇటీవల ఉద్యోగుల సౌకర్యార్థం వాటిని మార్పు చేయాలని నిర్ణయించిన అధికారులు యూనివర్సిటీ ఇంజినీర్స్ కార్యాలయం నుంచి పనులను ప్రారంభించి, పూర్తి చేశారు. షాపింగ్ మాల్స్, పెద్ద హొటళ్లలో ఉన్న మాదరిగా టాయిలెట్‌ను తీర్చిదిద్దారు. పరీక్షల విభాగంలో దాదాపు 300 మందికి పైగా సిబ్బంది విధులు నిర్వహిస్తారు. వారి కోసం రెండు టాయిలెట్స్ బ్లాక్‌లు సుదీర్ఘకాలం క్రితం నిర్మించారు. కాల గమనంలో ఇవి పూర్తిగా పాడైపోయాయి. వర్సిటీలో ప్రతి విభాగాన్ని ఆధునికీకరించే పనిలో ఉన్న అధికారులు పరీక్షల విభాగంలో టాయిలెట్స్ బ్లాక్ సైతం మార్పు చేయాలని నిర్ణయించారు.

ఇంజినీరింగ్ అధికారులు ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేసి మూడు నెలల క్రితం పనులు ప్రారంభించి, పూర్తి చేశారు. నూతనంగా అభివృద్ధి చేసిన టాయిలెట్స్ బ్లాక్ వాష్ బేసిన్లకు గ్రానైట్ వాడారు. ఫ్లోరింగ్ పూర్తిగా టైల్స్ వేశారు. కమోడ్స్, యూరిన్ పార్టీషియన్స్ కొత్తవి అమర్చాడు. నిరంతర నీటి సరఫరా వ్యవస్థ, గోడలు, తలుపులు, కమోర్స్ వంటివి పూర్తిగా కొత్తవి ఏర్పాటు చేశారు. పూర్తి స్థాయిలో వీటిని మార్పుచేసి కొద్దిరోజుల క్రితం ఉద్యోగులకు అందు బాటులోకి తీసుకొచ్చారు. నాడు-నేడు పథకం స్ఫూర్తితో వర్సిటీలో, విభాగాలు, కార్యాలయాల్లో ఉన్న మౌలిక వన తులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నారు. ఇప్పటికే ప్రతీ విభాగంలో టాయిలెట్స్, రెస్ట్-రూమ్‌లను మార్పు చేసిన ఏయూ అధికారులు, ఉద్యోగులు అధికంగా ఉండే విభాగాలపై దృష్టి సారించారు. దీనిలో భాగంగా పరీక్షల విభాగంలో రూ.5 లక్షల వ్యయంతో రెండు టాయిలెట్స్ బ్లాక్ పూర్తిగా ఆధునికీకరించారు.



Chief Patron Prof. P.V.G.D.Prasad Reddy, Chief Editor & Publisher Prof. M.James Stephen,
Editorial Team Prof. G.Girija sankar, Dr. Ch.Satyanarayana, Mr. P.Ravindrababu, Mr.V.V.S.V.Narasimham,
Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone: 0891-284422